క్లుప్తంగా

సమ్మెలోనే జేపీఎస్‌లు


సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

దుమ్ముగూడెం: మండలంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలోనే కొనసాగుతున్నట్టు మంగళవారం తెలిపారు. మంగళవారం విధుల్లో చేరకపోతే తమ సర్వీసులను రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించినప్పటికీ తమ సర్వీసుల క్రమబద్ధీకరణ కోసం తమ సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

నేడు కరకగూడేనికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

కరకగూడెం: తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నేడు మండలానికి రానున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తునికాకు బోనస్ రూ.30 కోట్ల చెక్కులను మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

'కంటి వెలుగు' శిబిరం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఆసుపాక గ్రామ పంచాయతీలో మంగళవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ కుసనోతు లింగయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈవో రాజు, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

భద్రాచలంటౌన్: పట్టణంలోని శ్రీ నరసింహా సేవా వాహినికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ ఏడాది రైతే రాజు అనే నినాదాన్ని లోకానికి చాటి చెప్పాలని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి 1,008 మంది రైతులతో సహస్రధిక రైతు పూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు శ్రీ నరసింహా సేవా వాహినికి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మంగళవారం నరసింహా స్వామివారి ఆలయంలో విలేకరులతో మాట్లాడగా శ్రీధర్ స్వామి, సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తగాదా కేసు నమోదు

దమ్మపేట: మామిడి చెట్టు కారణంగా జరిగిన గొడవలపై ఒకరిపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. మండలంలోని వెంకటాద్రిగూడెంకు చెందిన తుమ్మ రాజు గత నెల 29న తన ఇంట్లోని మామిడి చెట్టు కాయలను అమ్మేందుకు యత్నించగా, గ్రామానికే చెందిన చెన్ను వీరయ్య అడ్డుపడడమే కాక రాజుపై దాడి చేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

కట్నం కోసం వేధింపులపై..

భార్యను శారీరక, మానసిక వేధిస్తుండడమే కాక అదనపు కట్నం కోసం రావాలని డిమాండ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని అర్లపెంటకు చెందిన ఊకే నాగేంద్ర, కవిత ప్రేమ వివాహం చేసుకోగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈనెల 7వ తేదీన మద్యం మత్తులో కవితను కొట్టిన నాగేంద్ర అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో నూతనంగా నియామకమైన అంతర్గత జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతులను మంగళవారం ఏరియా ఎస్వోటు జీఎం డి.లలిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్ రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రావు, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో వర్షం..


రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షం

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారిగూడెం, బాలరాజుగూడెం గ్రామాల్లో మంగళవారం భారీ ఈదురు గాలులతో కూడిన రాళ్ల వర్షం పడింది. వర్షంతో కూడిన గాలుల తాకిడితో బాలరాజుగూడెం గ్రామ శివారులో పెద్ద చెట్టు నేలకు ఒరిగి, రహదారిపై పడిపోగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కుర్సం శ్రీను, స్థానికులు చెట్టును తొలగించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

సింగరేణి ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం

● వలు క్రీడల్లో తర్ఫీదు

మణుగూరుటౌన్: వేసవికాలంలో చిన్నారులకు ఆటవిడుపు కల్పించడం కోసం సింగరేణి సంస్థ చేపట్టిన వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులు మరింత ఉత్సాహంగా గడుపుతున్నారు. ప్రతీఏటా విద్యార్థులకు పాఠశాలలకు సెలవులు ఇచ్చిన వెంటనే సింగరేణి యాజమాన్యం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని భద్రాద్రి స్టేడియంలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి ఉద్యోగుల పిల్లల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి సింగరేణి సంస్థ ప్రతీఏటా వేసవిలో పాఠశాల సెలవుల్లో ఉచిత క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీంతో విద్యార్థులు ఎండలో గడపకుండా ఉదయం సాయంత్రం ఈ వేసవి శిక్షణా కేంద్రానికి చేరుకొని వివిధ రకాల ఆటల్లో శిక్షణ పొందుతున్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, కరాటేల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కేంద్రంలో సుమారు 120 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఒక టీషర్టు సర్టిఫికెట్ అందజేస్తారు. అదే విధంగా విద్యార్థులకు సాయంత్రం కాగానే అల్పాహారంగా బిస్కెట్స్ ఇస్తారు. సాయంత్రం కాగానే అత్యంత ఉత్సాహంతో భద్రాద్రి స్టేడియం చేరుకొని సంతోషంగా ఆటలు ఆడుకుంటున్నారు. దీంతో విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి వారికి నచ్చిన ఆటల్లో తర్ఫీదు పొందుతూ మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతున్నారు. సింగరేణి ఏర్పాటు చేస్తున్న ఈ వేసవి శిక్షణా తరగతులు తమకు ఎంతో సరదాగా , ఉపయోగకరంగా ఉంటున్నాయని విద్యార్థులు తెలుపుతున్నారు.


కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులు


బాస్కెట్ బాల్ శిక్షణ..


ఫుట్‌బాల్ శిక్షణలో..

సెలవులు ఆనందంగా గడుస్తున్నాయి



ఈ సమ్మర్ కోచింగ్ వలన వేసవి సెలవులు ఆనందంగా గడుస్తున్నాయి. వివిధ రకాల క్రీడల్లో శిక్షణ పొందటం వలన ఆటల పట్ల కొంత అవగాహన పెరుగుతుంది. ఆటలపై అవగాహన పెరగటంతో ఆడాలనే ఆసక్తి కలుగుతుంది. క్రీడల్లో పాల్గొనడంతో మరింత ఉత్సాహంగా ఉంటున్నాం. బాస్కెట్ బాల్ నేర్చుకోవడానికి ప్రతీరోజు వస్తున్నాను.

– సాయిహర్షిణి, విద్యార్థిని, మణుగూరు

ఫుట్‌బాల్ నేర్చుకుంటున్నా..



వేసవి క్రీడా శిక్షణా తరగతులు మరింత ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటున్నాయి. అందరితో కలిసిఆడుకోవడం సంతోషంగా ఉంది. ప్రతీ ఏటా సింగరేణి ఇలాంటి శిక్షణ ఇవ్వడం వలన క్రీడల్లో ఆసక్తిపెరుగుతుంది. సింగరేణి కల్పిస్తున్న ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాం. ఫుట్ బాల్ నేర్చుకుంటున్నాను.

– సిద్ది విఘ్నేశ్వర్, మణుగూరు

విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది



వేసవి శిక్షణా తరగతుల వలన విద్యార్థుల్లో ఆసక్తి మరింత పెరుగుతుంది. శిబిరాల్లో విద్యార్థుల్లోని ప్రతిభకు మరింత పదును పెట్టొచ్చు. ప్రతీ ఏటా సింగరేణి ఇటువంటి శిక్షణ పెట్టడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి మంచి క్రీడాకారులను తయారుచేయొచ్చు.

– టి. మురుగన్, కరాటే కోచ్, మణుగూరు

ప్రతిభకు పదును పెడుతున్నాం



సింగరేణి ఉద్యోగుల పిల్లల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి సింగరేణి సంస్థ ప్రతీ ఏటా వేసవిలో పాఠశాల సెలవుల్లో ఉచి త క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. విద్యార్థులకు సైతం ఈ శిక్షణ మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. విద్యార్థులు మరింత ఉత్సాహంగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది.

– జాన్‌వెస్లీ, స్పోర్ట్స్ సూపర్ వైజర్, మణుగూరు

భద్రాచలంలో బహిరంగ సభ నిర్వహించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలం: భద్రాచలం ఏజెన్సీ ప్రాంత సమస్యలపై ప్రభుత్వ దృష్టిలోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలంలో భారీ బహిరంగ సభను జరపాలని డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ప్రాంత సమస్యలను రేవంత్‌కు వివరించారు. గిరిజనులకు పెద్ద దిక్కుగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత, రామాలయ అభివృద్ధిపై చిన్న చూపు, గిరిజనులకు మౌళిక వసతుల కల్పనలతో వెనుకబాటు తదితర సమస్యలను వివరించారు. నాయకులు శ్రీకాంత్ రెడ్డి , సున్నం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దమ్మపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలను విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించామని సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మందలపల్లి, ముష్టిబండ, నాచారం, మొద్దులగూడెంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


బూర్గంపాడు: చెక్కు అందజేస్తున్న కాంతారావు

బూర్గంపాడు: నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, సీఎం సహాయ నిధి నిరుపేదలకు గొప్పవరమని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మండలంలోని తాళ్లగొమ్మూరు రైతు వేదికలో మంగళవారం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. అనంతరం అభివృద్ధితో పాటు కార్మికులకు అందించిన సేవలకు బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డికి శ్రమ శక్తి అవార్డు రావడంతో ఆయన్ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతోనే సహకారం అందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.బీఆర్ఎస్ అభివృద్ధికి కృషి చేస్తూనే, మరో పక్క కార్మికుల అండగా నిలబడ్డాడని గుర్తు చేశారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలం సమస్య పరిష్కరించాలని వినతి...

అశ్వాపురం: మండల కేంద్రంలో వారాంతపు సంత నిర్వహణకు స్థలం సమస్యతో ఇబ్బంది పడుతున్నామని అధికారులతో మాట్లాడి స్థలం సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు అశ్వాపురం సర్పంచ్ బాణోత్ శారద వినతిపత్రం అందజేశారు. మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రేగాను వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్ బాణోత్ శారద, కో ఆప్షన్ సభ్యుడు షేక్ గంజిషాహిద్‌లు కలిసి సమస్య విన్నవించారు. మంత్రి పువ్వాడతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అశ్వారావుపేటరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లూథరన్ విల్సన్, జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మీ, సర్పంచ్ పొడియం సత్యవతి, ఎంపీటీసీ మారుతి లలిత, బీఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వర్లు, మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్‌రావు, ఉప్పల ప్రసాద్ పాల్గొన్నారు.

ములకలపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. సర్పంచ్ బీబినేని వీరభద్రం, తహసీల్దార్ శేషగిరిరావు, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, సర్పంచ్‌లు గడ్డం భవాని, బైటి రాజేశ్, సున్నం సుశీల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు చీకటి ప్రకాశ్, కొండవీటి రాజారావు, బొంతు నందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీఓ

దమ్మపేట: మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీ.రామారావు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో నివాసంలో కలశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండల పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు.


లబ్ధిదారులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు

గ్రామదీపికల వినతి..

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు గ్రామదీపికలు తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో లక్ష్మిరాజ్యం, ధనలక్ష్మి, పుష్ప, నాగమణి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పోరాట ఫలితమే తునికాకు బోనస్

దుమ్ముగూడెం: తునికాకు బోనస్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపట్టిన పోరాటాల ఫలితంగా బోనస్ వచ్చిందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వై.వంశీకృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బోనస్ విడుదల కావడానికి చొరవ చూపిన సీసీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య ,కొర్స చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, కాకా కృష్ణ, లక్ష్మయ్య, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల నిరసన

తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీగా తరలివెళ్లారు. పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: నిరసన తెలుపుతున్న వీఓఏలు, నాయకులు


భద్రాచలంఅర్బన్: నిరసనలో మాట్లాడుతున్న నాయకులు



బూర్గంపాడులో..

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పినపాక: మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు ఎంపీసీలో ఈ.జ్ఞాని 444, ఎస్‌కె.ఇమ్రాన్ 441 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో అభిషేక్ 968 మార్కులతో మొదటి స్థానం, మనోజ్ 961 మార్కులు రెండవ స్థానంలో నిలిచాడు. బైపీసీ విభాగంలో నిరీషా 964 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.


ఈ.వర్మ

భద్రాచలం: భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఈ.వర్మ 963 మార్కులతో, బైపీసీలో 914 మార్కులతో నాగ సంజనా, హెచ్ఈసీలో 790 మార్కులతో కే రాధ, హెచ్‌సీఈసీలో 701 మార్కులతో కె.సునీతలు ప్రథమ స్థానంలో నిలిచారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో మొదటి సంవత్సరంలో 65 మంది పరీక్ష రాయగా 20 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా విద్యాలయంలో 34 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల బాలికల కళాశాలలో సెకండియర్‌లో 57 మందికి 52 మంది ఉత్తీర్ణత, మొదటి సంవత్సరంలో 57 మందికి 48 మంది ఉత్తీర్ణత సాధించారు.


ఎస్‌కె.హసీనా


సమీనా

అశ్వారావుపేటరూరల్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో ప్రభుత్వ మైనార్టీ, బీసీ గురుకుల కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. మైనారిటీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్‌కె.హసినా 461 మార్కులు, బైపీసీలో పి.చాందిని 417 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎండి.సుహాన 956, బైపీసీలో ఎస్.అంకిత, ఎస్‌డీ కరీమ్‌బీ, ఎస్‌కే నసీమా 953 మార్కులు సాధించారు. బీసీ బాలిక గురుకుల కళాశాల ప్రథమ ఎంపీసీలో ఎం.మాధురి 404, బైపీసీలో కే.దుర్గ ప్రసన్న 416 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బి.దీపిక అనే ఎంపీసీలో 926 మార్కులు, బైపీసీలో కె.దీప్తి 920 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం హెచ్ఈసీ జి.రాజేశ్వరి అనే విద్యార్థి 410 మార్కులు, సీఈసీలో సీహెచ్.కవిత 381 మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీ నుంచి టి.సాయిశ్రీ చైతన్య 953, హెచ్ఈసీ నుంచి కె.నాగలక్ష్మీ 940 మార్కులు సాధించారు.


నాగ అక్షయ


వై.శ్రావ్య

అశ్వాపురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జక్కం మౌక్తిక నాగ అక్షయ 460 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో వై. శ్రావ్య 978 మార్కులు సాధించారు.


బి.ఉషా


బి.అంజలి


కె. సుష్మా

గుండాల: స్థానిక కళాశాలల్లో గతేడాది కంటే ఈ విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో వి.ఉషా 922 మార్కులు, హెచ్ఈసీ సుష్మా 751 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. గురుకుల కళాశాల నుంచి మొదటి ఇంటర్‌లో 110 మందికి 110 మందితో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో బి.వెంకటేష్ 956, మొదటి ఇంటర్ ఎంపీసీలో గణేష్ 426 మార్కులు సాధించారు. ఆళ్లపల్లి మండలం మర్కోడు అక్షర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బి. రాణి 946 మార్కులు, సాత్విక 939 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు.

బూర్గంపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండ్ ఎంపీసీ నాగేంద్ర కిషోర్ 974, ఎస్.మేఘన బైపీసీలో 973 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో మొదటి ఎంపీసీలో పుట్టి స్వాతి 457, బైపీసీలో నైనార్ 347, సీఈసీలో క్యాంజ్ కుమార్ 259, హెచ్ఈసీలో పుట్టి సాక్షిత 342, ఒకేషనల్ విభాగంలో సిటీ కోర్సులు కొప్పుల అనీల్‌కుమార్ 457, డి.పూజిత 456, మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.


ఎం.సుమిత


యాంజిల్

చంద్రుగొండ: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ద్వితీయ ఎంపీహెచ్ డబ్ల్యూలో ఎం.సుమిత 970 మార్కులు, ఫస్ట్‌ఇయర్‌లో సున్నం యాంజిల్ 480 సాధించింది.

దమ్మపేట: మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో గిరిజన గురుకుల బాలికల కళాశాల ద్వితీయ ఎంపీసీలో బాదావత్ పావని 982, బైపీసీలో భూక్యా పావని 964, సీఈసీలో తామ నిరీక్షణ 949, హెచ్ఈసీలో పూనెం జాహ్నవి 948 మార్కులు సాధించారని వివరించారు.


ఎస్. రీతిక


ఎం.లహరి

మణుగూరుటౌన్: మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎం.లహరి 984 మార్కులు, ఎంపీసీలో ఎస్.రీతిక 969 మార్కులు, సీఈసీలో డి.కల్యాణి 806, హెచ్ఈసీలో పి.అఖిల 609 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.రవికుమార్ 463, బైపీసీలో పి.హిందూప్రియ 376, సీఈసీ విభాగంలో కె.దివ్య 438, హెచ్ఈసీలో పి.పండురాజ్ 392 మార్కులు సాధించారన్నారు.

చర్ల: చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సర ఎంపీసీలో ఎం.లీలా సర్షిత 404, బైపీసీలో కారం సింధూజ 347 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో చిట్టిమళ్ల సాయివర్షిత్ 963, బైపీసీలో వజ్జా ఊర్మిత 965, సీఈసీలో ఎం.సుదర్శన్ 574, హెచ్ఈసీలో ఈసం సుస్మిజ 747మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరంలో ఈటీలో వాసం కావ్య 473, ఎంఎల్‌టీలో పి.శిరీష 472, ఎంటీలో కోరం నిఖిల్ 459 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో బట్టా నందిని 951, జీ.ఉషారాణి 929 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.


కాకి అనూష


అజ్మతున్నీసా

ములకలపల్లి: ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో కాకి అనూష 987 మార్కులు, బైపీసీలో అజ్మతున్నీసా 984 మార్కులు సాధించారు. కస్తూర్బాగాంధీ బాలికల కళాశాలతోపాటు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేజీబీవీలో ఎంపీహెచ్‌డబ్ల్యూ ప్రథమ ఎంపీసీలో లక్ష్మీప్రసన్న 462 మార్కులు, బైపీసీలో 419 మార్కులు సాధించారు.

'బ్రిలియంట్'గా ఫలితాలు..


విద్యార్థులతో కళాశాల బృందం

బూర్గంపాడు: సారపాక బ్రిలియంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని అధినేత బీఎస్ఆర్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో దారం శ్రీష్మితరెడ్డి 982, ఎస్.రమ్యశ్రీ 978, బైపీసీలో ఎం. విష్ణు వర్ధన్ రెడ్డి 941 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో దారం సుశ్రిత రెడ్డి 459, సీహెచ్ మానస 451 మార్కులు సాధించారు.

శ్రీవిద్య–కృష్ణవేణి ప్రభంజనం


అఫ్రీన్


నిఖిత


సుదీప్తి


వాసంతిలక్ష్మి


ఎం.శ్రీలేఖ



నవ్య


మణుగూరు రూరల్: మణుగూరుకు చెందిన శ్రీవిద్య–కృష్ణవేణి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ పువ్వు కాయల శంకర్ తెలిపారు. ద్వితీయ ఎంపీసీ విభాగంలో ఎస్‌కె.అఫ్రిన్ 985, బైపీసీలో జె.నిఖిత 984, సీఈసీలో జి.సుదీప్తి 981 మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీలో బి.వాసంతిలక్ష్మీ 463, బైపీసీలో ఎం.శ్రీలేఖ 424, సీఈసీలో టి.నవ్య 434 మార్కులు సాధించారు.

సిద్ధార్థ ఒకేషనల్ కళాశాల విజయకేతనం..

మణుగూరుటౌన్: పట్టణంలోని సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసిన కళాశాల ప్రిన్సిపాల్ వల్లభనేని విజయ్‌కుమార్ తెలిపారు. మొదటి ఎంఎల్‌టీలో కార్తీక్‌కుమార్ 483, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్)విభాగంలో వి.నవ్యశ్రీ 459 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్)లో కె.అర్చన 962, ఎంఎల్‌టీ విభాగంలో బి.మౌనిక 932 మార్కులు సాధించారు.

'వాహిని'లో ఉత్తమ ప్రతిభ


మౌర్యనందిని


సౌమ్య

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని ఆర్ ఆర్ కె.వాహిని కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారని డైరెక్టర్లు జివి మహేశ్వరరావు,మోహన్ సూర్యం తెలిపారు. సెకండియర్ బైపీసీలో మౌర్య నందిని 979, ఎంపీసీలో ఒ.సౌమ్య 957, మొదటి ఎంపీసీలో జి.మహిమ మేఘన 462, ఎంపీసీలో కె.సమతావేణి 461, జి.అమృతవేద వినోదిని 451, బైపీసీలో దుర్గా మహాలక్ష్మి 414 సాధించారు.

'మారుతీ' విజయభేరి


విద్యార్థులకు జ్ఞాపికలు అందజేత

భద్రాచలంలోని మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) మొదటి సంవత్సరంలో ఏ.అమృత 465, ఎం.పావని 446, ఎంఎల్టీ మొదటి సంవత్సరంలో బి.శ్రీజన్య 429లు, ఎస్‌కె.షాజహాన్ 421, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) ద్వితీయ సంవత్సరంలో పి.వర్షిత 907, కె.అశ్విని 864 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఎస్ఎల్ కాంతారావు, చైర్మన్ బి.సుబ్బరాజు, ఎస్‌ఎన్వి రామారావు, మెమొంటోలు అందించి అభినందించారు.

సత్తాచాటిన 'వీకేడీవీఎస్'


గౌతమి శ్రీ

అశ్వారావుపేటరూరల్: ఇంటర్ ఫలితాల్లో అశ్వారావుపేట వీకేడీవీఎస్ రాజు కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారని ప్రిన్సిపాల్ శేషుబాబు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.గౌతమిశ్రీ 466, కె.సాహితి 465 మార్కులు, సీఈసీలో పి.చందన పద్మ 451, బైపీసీలో 422 మార్కులు, సీఈసీలో శ్రీ ఆంజనేయ 444 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ ఎంపీసీలో కె.మనీషా 989 మార్కులు, ఎస్.అక్షయ 987, బైపీసీలో ఎస్.సుఖన్య 985, ఎంఈసీలో కె.జాహ్నవి 937 మార్కులు, సీఈసీలో శీమకుర్తి ప్రసున గంగోత్రి 962, వి.లలితశ్రీ 935 మార్కులు సాధించారు.

మనిషా